
# ...And a High Cloud Ring of Mystery




Hovering like a giant's smoke ring, a great cloud appeared at sunset over Flagstaff, Ariz. last Feb. 28 and set off a continuing scientific mystery. Watchers struck by the cloud's odd shape and huge size, took pictures, like these four, at different times and from widely scattered locations in the state. Dr. James McDonald, a meteorologist at the Institute of Atmospheric Physics in Tucson, has been accumulating the pictures. Using them as the basis for trigonometric calculation, he has made a startling discovery that the cloud was at least 26 miles high and 30 miles across. "It is higher and bigger," he says, "than a cloud should be." The circle was too high to be made by a jet plane, and so far as Dr. McDonald can determine, there were no rockets, rocket planes or bombs being tested nearby that day. He hopes anyone else with pictures will lend them to him, for he would like some more clues about the cloud. 26 miles up - no water droplets exist at that height to make a cloud.



5:10 P.M., N.E. OF PRESCOTT



6:15 P.M., N. OF PHOENIX




6:30 P.M., W.N.W. OF WINSLOW




కల్వరి ప్రింటర్స్, రాధిక టాకీస్ దగ్గర, వరంగల్. 9908863631

# *Son of Man, Son of God and Son of David*



## మనుష్య కుమారుడు దేవుని కుమారుడు
## మనుష్య కుమారుడు దావీదు కుమారుడు









లార్డ్ జీసస్ క్రైస్ట్

# మనుష్య కుమారుడు దేవుని కుమారుడు
# మనుష్య కుమారుడు దావీదు కుమారుడు

మానవ చరిత్రలోనే ఇదొక చారిత్రాత్మకమైన సమయమైయున్నది. మనం యేసుక్రీస్తుతో కూడా కలిసి ఈ మానవ చరిత్రలో చివరి ముగింపు దశలో జీవిస్తున్నాము. దేవుని కుమారుల బయలుపాటు కలిగి ప్రభువు తన వధువును తీసుకువెళ్లడానికి సిద్ధంగా ఉన్నాడు.

దేవుని కృప మన విశ్వాసాన్ని పరీక్షిస్తుంది, వాక్యమనే అద్దంలో మార్పులేని వాక్యంతో, మనల్ని మనం అద్దంలో చూసుకున్నప్పుడు వాక్యదేహంగా మనం కనబడుతాం. మన జీవితం సువార్తకు అనుగుణంగా మార్చబడాలి. అప్పుడు నేను దేవుని వాక్యంగా మార్చబడి ప్రభువు సన్నిధిలో చేర్చబడుతాం.

క్రైస్తవులు, ఒక ధృడ నిశ్చయంతో దేవుని ఆజ్ఞలతో నిలబడాలి, పాపంలేని వారంగా ప్రభువు ఎదుట, ఆయన వధువుగా ఉండాలి. ఆయన పునరుత్థానంలో మనం పునరుద్ధరించబడినాము. ఆయన సర్వాధికారియైయుండి, భూలోకము మీదను, మరియు పరలోకములో ఆయన అధికారం కలిగి ఉన్నాడు (రోమా 8:28-30; 2కొరింథి 5:14-21; (1కొరింథి 6:17). "అటువలె ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయై యున్నాడు".

దేవుడు తన విశ్వాసులపైన పూర్తి నమ్మకం ఉంచాడు. దేవుడు ఒకసారి అపవాదితో ఇలా అన్నాడు. నా సేవకుడైన యోబు గురించి ఎప్పుడైనా ఆలోచించావా! భూమి మీద ఆయన ఉన్నట్టుగా ఎవరూ లేరు. అప్పుడు సాతాను ఇలా అన్నాడు. నేను ఆయనను శపిస్తానని అన్నాడు. అప్పుడు దేవుడు ఇలా అన్నాడు. నీవు ఏదైన చెయ్యి, కాని ఆయన ప్రాణాన్ని మాత్రం ముట్టుకోవద్దు అని అన్నాడు. అపవాది యోబు స్నేహితులను, భార్యను, పిల్లలను, ఆయనకున్న సమస్తాన్ని అపవాది దూరం చేసాడు. యోబు మాత్రం ధైర్యంగా విశ్వాసంలో



ఉన్నాడు. ఒక విశ్వాసి దేవుని యొక్క పరిపూర్ణమైన విశ్వాసంలోకి వచ్చినప్పుడు, ఏ సమస్య అతన్ని దేవునిలో నుంచి బయటకి నడిపించదు. అపోస్తలుడైన పౌలు ఇలా అన్నాడు. ఆకలైనను, బాధలైనను, వస్త్రహీనతయైనను, దేవుని ప్రేమనుంచి వేరు చేయలేరు (1పేతురు 1:22-23). "మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యమూలముగా అక్షయబీజమునుండి పుట్టింపబడినవారు, గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సులను పవిత్రపరచుకొనని వారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటము గాను ప్రేమించుడి".

మనము వాక్యములో వాక్యమైయున్నాము. ఆయనలో లంగరు వేయబడియున్నాము. అపవాదిగాడు అనుకున్నాడు - యోబు, దేవున్ని దూషిస్తాడనుకున్నాడు, కాని యోబు పరిపూర్ణమైన ప్రత్యక్షత కలిగి ఉన్నాడు. ఎందుకనగా, ప్రభువు అతన్ని ప్రేమిస్తున్నాడు. ఎన్ని సమస్యలు వచ్చిన కూడా యోబు దేవునిలోనే ఉన్నాడు.

నీకెప్పుడైతే ప్రత్యక్షత వస్తుందో, అప్పుడు నీవు క్రీస్తు వాక్యంతో గుర్తించబడతావు. దేవుని ప్రేమలోనుంచి నిన్ను ఏది తొలగించదు. ఏదియు లంగరు వేయబడిన నీ విశ్వాసాన్ని తొలగింపలేదు. ఆ విశ్వాసం ద్వారా ప్రభువు నిన్ను బలరపరచి, నీవు నడువవలసిన మార్గాన్ని తెలియపరుస్తారు.

నీ సొంత జ్ఞానం యొక్క విశ్వాసం సరియైనది కాదు. నిజమైన దేవుడు ఇచ్చిన విశ్వాసమే గొప్పది. ఉద్రేకపూరితమైన విశ్వాసం సరియైనది కాదు (1యోహాను 3:21-22). "ప్రియులారా, మన హృదయము మనయందు దోషారోపణ చేయనియెడల దేవుని యెదుట ధైర్యముగలవారమగుదుము మరిఅ మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయనవలన మనకు దొరకును".

యోబు యొక్క సమస్త శ్రమలలో ఆయన దేవుని యొక్క మనస్సును

మాత్రమే వెదకినాడు. యోబు ఆ కాలానికి ఇవ్వబడిన ప్రవక్త, అతను దేవుని యొక్క వాక్యాలను తన జీవితంలో నెరవేర్చుతున్నాడు. దేవుని యొక్క వెలుగులో నడుస్తున్నాడు. దేవుని యొక్క ప్రత్యక్షత ద్వారా తర్వాత ఏమి చేయాలి అని దేవుని ప్రత్యక్షత గురించి ఎదురు చూస్తున్నాడు; విశ్వాసులమైన మనము వాక్య ప్రత్యక్షతలో యోబు మాదిరిగా జీవించాలి. ప్రతీ ఒక్కరు అపోస్తలుల కార్యములు 2:38,39 ద్వారా నీటి బాప్తీస్మము పొందాలి. పాదపరిచర్య, ప్రభు బల్లలు, ఆయన చెప్పిన ప్రతి ఆజ్ఞను చేయాలి. ఆయన ప్రత్యక్షత పరచిన వాక్యం ద్వారా జీవించాలి. అప్పుడు దేవుని శక్తి మనల్ని పరలోకానికి నడిపిస్తుంది.

దేవుని వాక్యమార్గంలో వెళ్తున్నప్పుడు, ఆయన చిన్న వధువుపైన కడవరి వర్షాన్ని కురిపిస్తాడు. ఆయన చెప్పింది చేస్తారు. ఆయన నూతన మార్గాన్ని తెలియపరుస్తారు. ఆయన తన వాక్యరూపాన్ని మనకు అనుగ్రహిస్తారు. వేరొక రూపాన్ని ఇవ్వరు. వధువుకు లేవికాండం 23 అధ్యాయంలో ఉన్న అన్ని వాగ్దానాలు ఇస్తారు. అంత్యకాలం యొక్క వధువుకు దేవుడు సమస్త అధికారాన్ని అనుగ్రహిస్తారు, ఈ లోకాన్ని జయించడం ద్వారా మరియు తన విశ్వాసం ద్వారా అనుగ్రహిస్తారు. మనయొక్క ప్రతి అవిశ్వాసాన్ని తన రక్తంతో కడిగివేస్తాడు. తన ప్రజలను పరిశుద్ధపరుస్తాడు.

యోబు ప్రతి యొక్క దేవుని వాక్యానికి విధేయత చూపాడు. యోబు మనకు ఒక ప్రేరణగా ఉన్నాడు. యోబుకు ఇవ్వబడిన ప్రత్యక్షత అపవాది దొంగిలించలేడు. దేవుడు యోబు చుట్టు అగ్నికంచె వేసెను. అపవాదిగాడు అవిశ్వాసుల ద్వారా పనిచేస్తున్నాడు. విశ్వాసులు, తమకు కలిగిన విశ్వాసాన్ని అపవాదిగాడు దొంగిలిస్తున్నాడు. కేవలం ఎన్నిక చేయబడినవారు మాత్రమే సత్యవాక్యముతో గుర్తించబడుతారు. ఎన్నిక అనగా దేవుని ఉచితమైన కృప (మత్తయి 11:25). "ఆసమయమున యేసు చెప్పినదేమనగా-తండ్రీ, ఆకాశముకును, భూమికిని ప్రభువా, నీవు జ్ఞానులకును, వివేకులకును ఈ



సంగతులను మరుగుచేసి పసిబాలురకు బయలుపరచినావని నిన్ను స్తుతించుచున్నాను".

ఈ రోజులలో యోబు లాంటి శ్రమలు మనకు కూడా వస్తున్నాయి; యోబు లాంటి సహనాన్ని మనము కూడా కలిగి జీవించాలి, శ్రమలు వచ్చినప్పుడు, క్రీస్తు యేసు కలిగిన మనస్సు కలిగిఉండాలి, అప్పుడే మన దగ్గర నుంచి శ్రమలు తొలగిపోతాయి.

యేసుక్రీస్తు విమోచనను తన శరీరంలో ముగించెను. యేసుక్రీస్తు, తన విమోచన ద్వారా తన వధువు ఎత్తబడుతుంది. తర్వాత ఇశ్రాయేలు దేశంలో 1,44,000మంది రక్షించబడుతారు. తర్వాత వేయ్యేండ్ల పరిపాలన ఉంటుంది. అవిశ్వాసులకు దేవుని ప్రత్యక్షత కలుగదు, కేవలం ఎన్నిక చేయబడిన వారికి మాత్రమే ప్రత్యక్షత కలుగుతుంది. (మలాకి 4:1,2,3; మత్తయి 3:12; ప్రకటన 22:9-11; 17:9;) (ప్రకటన 19:20; 20:25; దానియేలు 12:10; అపోస్తలు 3:21).

అన్యవధువులో చివరి గొఱ్ఱెపిల్ల జన్మించిన తర్వాత (రోమా 11:25) వారు ఎత్తబడుతారు. ఇశ్రాయేలీయులు 1,44,000 మంది రక్షించబడుతారు. వధువు ఎత్తబడిన తర్వాత రోమన కాథలిక్ సంఘము అన్యజనులకు సువార్త ప్రకటించబడదు. అప్పుడు శ్రమల కాలం, కరువు, భూకంపములు, లాస్ఎంజిల్స్ కాలిపోవడం జరుగుతుంది. కొందరు శ్రమల ద్వారా రక్షించబడతారు. వారియొక్క సాక్ష్యము ద్వారా రక్షించబడతారు.

ఈ రోజులలో అనేక తప్పుడు బోధలనుంచి జాగ్రత్త కలిగి ఉండాలి. ఆయన వాక్యంలో నుంచి ఒకటి కలుపకూడదు, ఒకటి తీయకూడదు.

(హెబ్రీయులు 12:8). "కుమాళ్లయిన వారందరు శిక్షలో పాలుపొందుచున్నారు, మీరు పొందని యెడల దుర్బీజులేకాని కుమారులు కారు".

యేసుక్రీస్తుల వారు దేవుని వాక్యముతో శాస్త్రులు మరియు పరిసయ్యుల అవిశ్వాసములను, సిద్ధాంతాలను గద్దించారు. కాని నేటి క్రైస్తవులు పడిపోయిన

దేవదూతల్లాగా ప్రవర్తిస్తున్నారు. అపవాది క్రియలను జరిపిస్తున్నారు. నువ్వు ఈ వర్తమానాన్ని తృణీకరించినట్లైతే నీవు భ్రమలలో ఉన్నావని అర్థం (యోహాను 3:18; అపో.కా. 3:23). నీవు ఈ వర్తమానం విని తృణీకరించినట్లైతే, పరిశుద్ధాత్మను తృణీకరించినట్టే. అంత్యకాలం ముగించబడడానికి ఎటువంటి ప్రత్యేకత ఇవ్వబడలేదు. అందరూ భ్రమల ద్వారానే రక్షించబడతారు. మనం ఏడు సంఘకాలాలు ద్వారా ప్రత్యక్షపరచబడినవారమై ఉన్నాము.
(మత్తయి 25:1-13; 1థెస్సలోనికయ 4:16; ప్రకటన 10:6; 18:4).

మన హృదయమనే దీపస్తంభము ఎప్పుడూ దీపం వెలుగుతూ ఉండాలి. ఇదిగో పెళ్ళికుమారుడు అనేస్వరం అర్ధరాత్రి వినబడింది. అది (మలాకి 4:5-6)లో చెప్పబడింది. పదిమంది కన్యకలు, ఐదుగురు కన్యకలు బుద్ధిగలవారు, మరియు ఐదుగురు బుద్ధిలేనివారు, వారు రోమన్ కాథలికణ పిల్లలు, ప్రొటెస్టెంట్ మొదలగువారు (ప్రకటన 2:21-23; ప్రకటన 9:20; 20:5,10,15). ఐదుగురు కన్యకలు రక్షించబడ్డారు, మరియు ఐదుగురు తీర్పులోనికి వెళ్ళారు. దేవుని వధువు మరియు 1,44,000మంది ఇశ్రాయేలీయులు యేసుక్రీస్తు సిలువ దగ్గర సంపూర్ణంగా రక్షింపబడ్డారు.

(లూకా 17:30). "ఆ ప్రకారమే మనుష్యకుమారుడు ప్రత్యక్షమగు దినమున జరుగును". అంత్యదినాలలో, దేవుని మర్మము ఏడవదూత విలియం బ్రెన్‌హాం ద్వారా బూర ఊదబడుచుండగా దేవుని మర్మఅ సమాప్తం అవుతుంది. అప్పుడు దేవుని వధువు లోకం నుండి పిలువబడుతుంది (మత్తయి 25:6; ప్రకటన 18:4). దేవుని వధువు లూథర్ వర్తమానం దా&వ్వరా, వెస్లీ వర్తమానం ద్వారా పరిపూర్ణతలోనికి రాలేదు, కాని, కేవలం పునరుత్థానపరచబడిన దేవుని వాక్యం ద్వారానే పునరుద్ధరించబడుతాం.

(రోమా 10:11). "ఆయన యందు విశ్వాసముంచు వాడెవడును సిగ్గుపడడని లేఖనము చెప్పుచున్నది". ప్రత్యక్షత అనేది ప్రభువు మనకు అనుగ్రహించే



వ్యక్తిగతమైనది. దానిద్వారా మనం రక్షణలోనికి వెళ్ళగలుగుతాం (యేషయా 6:10; రోమా 11-32; ప్రకటన 3:14-22).

(యోహాను 1:10-13). "ఆయన లోకంలో ఉండెను, లోకమాయన మూలముగా కలిగెను గాని లోకమాయనను తెలుసుకొనలేదు. ఆయన తన స్వకీయులయొద్దకు వచ్చెను, ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు. తను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా, తన నామమునందు విశ్వాసముంచి వారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టినవారే గాని, రక్తమువలననైనను, శరీరేచ్ఛవలననైనను మానుషేచ్ఛవలననైనను పుట్టినవారు కారు".

ఏడవదూత దేవుని వాక్యాన్ని బోధిస్తున్నప్పుడు దేవుని మర్మమంతా సమాప్తమవుతుంది. క్రీస్తులో పరిశుద్ధులు పునరుద్ధరించబడి, వాక్యాన్ని అర్థం చేసుకుంటారు (యోహాను 5:19-26).

పెంతెకోస్తు పండగ దినం నుంచి తిరిగి జన్మించిన ప్రతి విజయము దేవుని వాక్యము వినుట ద్వారా వస్తుంది. ఆ వాక్యము మనకు ప్రేరణ ఇస్తుంది. (అపోస్తలుల కార్యములు 2:41; రోమా 10:13-21; 1కొరింథి 13:1; గలతీ 3:2; ప్రకటన 2:7; ప్రకటన 2:11; 2:17; 3:6; 13:22).

యేసుక్రీస్తులవారు అధికారం కలిగిన దేవుని కుమారునిగా మాట్లాడినారు. ఇప్పుడు మనం ఆయన విభాగములలో ఆయనను గుర్తించవచ్చు. మనుష్యకుమారునిగా, దేవుని కుమారునిగా, దావీదు కుమారునిగా, ఇంకోమాటల్లో ప్రవక్త, యాజకునిగా, రాజుగా ఆయనను గుర్తించగలుగుతాం. ఒకసారి కానాను స్త్రీ, యేసుక్రీస్తును కలిసికొన్నది, తన కుమార్తెకు పట్టిన దయ్యమును వదిలించనీకి, కాని ప్రభువు నశించిపోవుచున్న ఇశ్రాయేలీయుల యొద్దకు వచ్చియున్నాడు అని చెప్పాడు. ఆమె ఆయనను దావీదు కుమారునిగా పిలువలేదు, ఆయన విభాగములలో మనుష్యకుమారునిగా ప్రవక్తగా ఉన్నాడు.

వేయ్యేండ్ల పరిపాలనలో దావీదు కుమారునిగా ఉంటాడు (అ.కార్యములు 1:6). ఆ కనాను అన్యురాలు ప్రభువును బల్ల మీద నుంచి ఏడు రొట్టెముక్కలు కూడా కుక్కపిల్లలు తింటుంది కదా, అని అన్నది. అప్పుడు ప్రభువు, నీ విశ్వాసమే గొప్పది, అని అన్నారు. ఆ సమయంలోనే ఆమె కూతురు స్వస్థత పొందుకుంది (మత్తయి 15:21-22).

విశ్వాసం ద్వారా మనం ప్రభువుకు నిజం చెప్పాలి. మన పాపాపలు పోవాలంటే, బిరుదులలో బాప్తీస్మం పొందకూడదు, బిరుదులన్ని దేవుని మహిమ గురించి ఇవ్వబడింది, మానవుల పాపక్షమాపణ నిమిత్తం కాదు (1పేతురు 3:21) (అపోస్తలుల కార్యములు 2:38). తండ్రి నామం; కుమారుని నామం; పరిశుద్ధాత్మ నామం, ఏకవచనం అయి ఉన్నది. ఆ నామమే “ప్రభువైన యేసుక్రీస్తు నామం”.

మనుష్యకుమారుడు, దేవుని కుమారుడు, దావీదు కుమారుడు, ఈ పరిచర్యలన్నీ యేసుప్రభు నెరవేర్చారు, మరియు ఈ బిరుదులన్ని ఆయనే అయి ఉన్నాడు. తండ్రీ, కుమార, పరిశుద్ధాత్మ - ప్రభువైన యేసుక్రీస్తు అయి ఉన్నాడు. దేవుడు ఈ చివరి దినములలో ఆయన తన ప్రజలతో ఉన్నాడు.

(యేషయా 9:6; మత్తయి 28:19). ఇవి ఆయన యొక్క గొప్ప బిరుదులై ఉన్నవి. అద్భుతకరమైన, సమాధానకర్త, ఆయనే పరిశుద్ధాత్మ, గొప్ప దేవుడు, నిత్యుడగు తండ్రి, ఇవ్వన్ని ఆయన బిరుదులై ఉన్నవి. ఆయన పేరు ప్రభువైన యేసుక్రీస్తు మనము బాప్తీస్మము తీసుకున్న వివాహం చేసుకున్న, ప్రార్థన చేసుకున్న, పాతిపెట్టబడాలన్న, జీవించాలన్న ప్రభువైన యేసుక్రీస్తు నామములోనే (అపో.కార్యములు 2:38;39;) అపో.కార్యములు 4:12; కోలస్సియులకు 3:17; దినవృత్తాంతములు 18:15-18; మత్తయి 21:11; హెబ్రి 1:1-2).

(యోహాను 8:15). “మీరు శరీరమును బట్టి తీర్పుతీర్చుచున్నారు; నేనెవరికిని తీర్పు తీర్చను”.



ఏర్పర్చబడిన వధువుకు ఆయన మధ్యవర్తిత్వము, ప్రధానయాజకుడై యున్నాడు. సంఘకాలములోని పరిశుద్ధులు అందరిని ఆయన కల్వరిలో విమోచించారు. ఒక రోజు రాజ్యాన్ని కలిగియుండవలసినది, యేసు కూడా తన యొక్క రాజ్యాన్ని ఏడు సంఘకాలముల పరిశుద్ధుల ద్వారా నెరవేర్చుతున్నారు. (యోహాను 14:14; ప్రకటన 1:6; 11:15). యేసుక్రీస్తు మధ్యవర్తిత్వం ద్వారా ఏడు సంఘకాలాల ద్వారా ఏడుముద్రల ద్వారా, ఆయన మధ్యవర్తిత్వం యొక్క పని ముగించబడుతుంది. వధువు ఎత్తబడి ఆయన కుడిప్రక్కన కూర్చుంటుంది. (ప్రకటన 4) అప్పుడాయన రాజులకు రాజైయున్నాడు. (ప్రకటన 5:8-14). వేయ్యేండ్ల పరిపాలనలో, ఆయన దావీదు కుమారునిగా ఉంటాడు. దయచేసి దేవుని వాక్యాన్ని చదవండి. దేవుని వాక్యం చదవడం ద్వారా నీవు దేవున్ని వాక్యాన్ని వ్యక్తిగతంగా రుజువు పరచబడుతుంది. వారు దేవుని వాక్యంలో ఏడుముద్రలతో ముద్రించబడ్డారు. (ప్రకటన 3:14; హెబ్రి 11:6; మత్తయి 15:9).

ఈ లోకం యొక్క సంఘం దేవున్ని, దేవుని కుమారుని లాగా, మరియు ఒక మధ్యవర్తిగా మరియు ప్రధాన యాజకునిగా, దేవునికి మరియు మనుష్యులకు మధ్య దేవుడు ఆరాధించబడతారు.

మనము దేవుని యొక్క కార్యాలు గుర్తించి, వాటిని మన జీవితంలో నిర్ధారించుకోవాలి. మనం మనయొక్క తపనను ఆత్మ ద్వారా తెలుసుకోవాలి. అప్పుడు ప్రభువైన యేసుక్రీస్తు మనలో కార్యాలు చేస్తారు. బూరధ్వని స్పష్టంగా వినబడనప్పుడు, యుద్ధమునకు ఎవడు సిద్ధపడగలడు, పాతనిబంధన గ్రంథంలో దేవుడు అనే అద్భుతములు చేసినాడు, ఇప్పుడు యేసుక్రీస్తు ద్వారా చేస్తున్నాడు (హెబ్రి 13:8).

★ యెహోవా అనగా తనకు తాను ఉనికిలోనికి తెచ్చుకున్న దేవుడు.

(ఆదికాండం 22:13-19)

★ యెహోవా యీరే అనగా సమకూర్చువాడు. (మత్తయి 14:15-21)

★ యెహోవా నిస్సి అనగా తనకు తాను ఉనికిలో ఉన్నవాడు.
(నిర్గమ 17:8-15; ప్రకటన 19:11-16)

★ యెహోవా రఫ అనగా నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే; నిను స్వస్థపరచువాడు ఆయనే.

★ యెహోవా షాలోమ్ అనగా సమాధానకర్త.
(న్యాయాధిపతుల గ్రంథం 6:23-24;) (లూకా 19:38)

★ యెహోవా షమ్మా అనగా ప్రస్తుతం నివసించుచున్న దేవుడు లేక సజీవుడైన దేవుడు. (ఎహెజ్కేలు 48:35; ప్రకటన 21:3;22; రోమా 10:4)

ఇశ్రాయేలీయులు దేవుని నామాన్ని ఆరాధిస్తుండేవారు. యేసుక్రీస్తు కన్యక గర్భం ద్వారా జన్మించి, ఆదాము వంశావలి పాపము నుండి మనల్ని రక్షించాడు. (1తిమోతి 3:16). దేవుడు అనేక బిరుదులలో పనిచేసినాడు. “ఎల్‌షెద్దాయి”, బలమైన రొమ్ములు కలిగిన దేవుడు, “యెహోవా రాహా” అనగా దేవుడే నా కాపరి అనగా యేసు నా రక్షకుడని అర్థం (యేషయ 45:15; 21:22).

(అపోస్తలులు గ్రంథం 4:12). “మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను”. దేవుడు మనకు ఒక రక్షకుడైయున్నాడు, మరి ఏ రక్షకుడు ఆయన దగ్గర లేడు. ఆయన ఇమ్మానుయేలుగా ఉన్నాడు, అనగా దేవుడు మనకు తోడైయుండెనని అర్థం. దేవుడు తన సంఘములో ఆయన వాక్యము ద్వారా పనిచేస్తాడు.

(యేషయా 35:8). “అక్కడ దారిగా నున్న రాజమార్గము ఏర్పడును, అది పరిశుద్ధమార్గమనబడును, అది అపవిత్రులు పోకూడని మార్గము, అది మార్గమున పోవువారికి ఏర్పరచబడును, మూఢులైనను దానిలో నడుచుచు త్రోవను తప్పకయుందురు”.



యోహాను సువార్తలో దేవుడు తన శిష్యులకు తెలియజేసాడు, నేను మీతో ఉంటానని, లోకము నన్ను చూడదు, కాని మీరు నన్ను చూస్తారు, నేను మీతోను, మరియు మీలోను ఉంటానని ఆరోజు తెలుసుకుంటారు.

దేవుని యొక్క వాగ్దానం నెరవేర్చబడాలి, అది పెంతెకోస్తు అను దినమున, దేవుని యొక్క శిష్యులు పరిశుద్ధాత్మ కొరకు కనిపెట్టుకొనియున్నారు, మనుష్య కుమారునిగా పరిశుద్ధాత్మ ద్వారా ప్రతి ఒక్కరిలోకి ప్రవేశించారు. ఇరవై నాలుగు గంటలు ఆయన వారిలో ఉంటారు. దేవుని వాక్య గ్రహింపు కొరకు (యోహాను 14; గలతీ 3:2) (1పేతురు 1:22-25; 1యోహాను 3:9).

దేవుని కుమారుడు, పెంతెకోస్తు దినమునుండి, లవొదికయ చివరి దినము అనగా వధువు ఎత్తబడేంత వరకు, పరిశుద్ధాత్మ ద్వారా మధ్యవర్తిగా పనిచేస్తారు. రక్తసంబంధీ అయిన విమోచకుని ద్వారా, అదృశ్యమగు దేవుని లాగా చివరి గొఱ్ఱెపిల్లను విమోచిస్తారు. నూతన నిబంధనలో ఉన్న తన వధువును రక్షిస్తారు.

మత్తయి 24:36లో యేసుక్రీస్తులవారు, శిష్యులకు అనేక విషయములు తెలియవని బోధించేవారు (అపో.కార్యములు 1:6-8) మొదటగా దేవుని వాక్యం అన్యులకు తెలియజేయబడుతుంది (ప్రకటన 10:3-4; యోహాను 12:2729).

ప్రకటన గ్రంథం మొదటి మూడు అధ్యాయాలలో అనేక విషయములు తెలియజేయులేదు. పెంతెకోస్తు దినములలో, కొన్ని విషయములను తెలియజేసినాడు. కాని వాటిని అంత్యకాలం వరకు అనగా నేటి వరకు ముద్రించాడు. దేవుడు ఏడుగురు దూతలను ఎన్నుకొని, ఆ ఏడుగురి దూతల కాలములలో వాళ్ళకు వర్తమానాన్ని అందించారు. ప్రతి ఒక్కరికి వర్తమానం ఇచ్చారు. దేవుని వాక్యం వినడం ద్వారానే వర్తమానం అర్థమవుతుంది (యోహాను 6:24).

మనం ఖచ్చితంగా దేవుని వాక్యాన్ని అర్థం చేసుకోవాలి (యోహాను

5:24-26). దేవుని సంఘము, దేవుని వాక్యం శబ్ధాన్ని వింటుంది. ఆయన శరీరంలోనికి, వాక్యంలోనికి అపోస్తలుల కార్యము 2:38 ద్వారా బాప్తీస్మము పొందుతుంది మరియు వర్తమానం గుర్తిస్తుంది.

మనయొక్క మొదటి జన్మ లోకంలో జరిగింది. ఆత్మీయంగా జన్మించి, శారీరకంగా పాపవిషయములో మరణించారు. (కీర్తన 51:5; ఎఫేసి 2:6). యేసుక్రీస్తు అన్నాడు, నేను ఏర్పర్చుకొన్న వారు నా స్వరం వింటారు, వారిని నా చేతిలోనుండి ఎవ్వరూ అపహరించరు. తండ్రి నాకు అనుగ్రహించిన వారు అందరు నా దగ్గరకు వస్తారు. ఏర్పాటు చేయబడిన వారు మాత్రమే, ఈ వర్తమానాన్ని నమ్ముతారు, విశ్వసిస్తారు.

సంఘకాలంలో యేసుక్రీస్తు మధ్యవర్తిగా ఉన్నాడు, మనుష్యకుమారునిగా ఉన్నాడు, న్యాయవాదిగా, యాజకునిగా ఉన్నాడు. పెంతెకోస్తు కానుండి ఇప్పుడు వరకు ఆయన యాజకునిగా ఉన్నాడు. కాని క్రీ.శ. 325ఎడిలో నైసియా ఆలోచన సభ రోమ్‌లో జరిగింది. అప్పుడు నుంచి సిద్ధాంతాలు, అన్య ఆరాధనలు మొదలైనవి.

ఇశ్రాయేలీయుల సంఘ చరిత్ర అపోస్తుల ద్వారా ముగించబడింది. కాని దేవుడు అపోస్తుల విశ్వాసాన్ని తిరిగి పునరుద్ధరించాడు. (మత్తయి 24:22). ప్రభువు అంత్యదినాలలో తన వాక్యాన్ని బయలుపరచుకుంటాడు. శరీరము ద్వారా కాదు ఆత్మద్వారా (మత్తయి 16:13-20). యేసుక్రీస్తుల వారు ఆత్మ ప్రత్యక్షతలను మనకనుగ్రహించారు. దేవుని వాక్యం ప్రవక్తల దగ్గరికి మాత్రమే వస్తుంది; (ప్రకటన 10:7; మలాకి 4:5-6: ఆమోసు 3:7). ఆ భయంకరమైన మహాదినము రాకమునుపు, నేను ప్రవక్తయగు ఏలియాను ముందుగా పంపుదును. ఎన్నిక చేయబడిన ప్రజలను అపోస్తుల వైపు త్రిప్పుతాడు. పెంతెకోస్తు విశ్వాసులు బాప్తీస్మము ఇచ్చు యోహాను యొక్క ఫలమైయున్నారు. (మలాకి 3:1) ప్రవక్త బ్రెన్‌హాం గారి ద్వారా, దేవుని చివరి కాల వధువు ఎన్నిక చేయబడిన వారు



తిరగి అపోస్తుల విశ్వాసంలోనికి పునరుద్ధరించబడతారు. (మత్తయి 17:1). తరువాత నేను వచ్చి భూమిని శపిస్తాను. (మలాకి 4:5-6).

దేవుని యొక్క రెండవ రాకడ ఆయన పరిపూర్ణ వాక్యముతో వస్తున్నాడు. ఆయన గలిలయుడైన మనుష్యునిగా కాదు. ఏడు సంఘకాలాలు, ఏడుముద్రల పరిపూర్ణ బయలుపాటు దేవుని ప్రవక్త ద్వారా నెరవేర్పు జరుగుతుంది. ఇశ్రాయేలువారు, హృదయ అందకారం ద్వారా ఆయనను తృణీకరించి చంపారు, వారు యేసుక్రీస్తును ఒక మనిషిగా గుర్తించారు. ఎవరు దేవుని వాక్యాన్ని పొందుకోరో, వారు దేవుని పిల్లలు కారు. (రోమా 8:6-8; యోహాను 10:1-5; 2కొరింథి 4:3; హెబ్రి 12:8)

పర్వతంపైన యేసుక్రీస్తు, పేతురుకు, యాకోబుకు తన మహిమను బయలుపరచారు. అప్పుడు పేతురు, ఏలియాకు ఒకటి, మోషేకు ఒకటి పర్ణశాల కడతానన్నారు. వారు ఎన్నిక చేయబడిన 1,44,000మంది ఇశ్రాయేలీయుల దగ్గరికి దేవుడు వీరిని పంపిస్తాడు. దేవుడు యోబుకు మరియు పేతురుకు, నేను తన వధువుతోనే ఉన్నానని బయలుపరచుకున్నాడు (జెకార్య 4; ప్రకటన 11; 2కొరింథి 13:1; దానియేలు 9:2; మత్తయి 16:27; 17:13; ప్రకటన 19:5-18) వేయ్యేండ్ల పరిపాలనలో ఇశ్రాయేలీయులకు యేసుక్రీస్తు దేవునిగా తెలియజేసుకుంటారు. (మలాకి 4:1-3).

పేతురు, ఏలియా ఎప్పుడు వస్తాడు - మలాకి 4:5-6. యేసు చెప్పాడు, ఈ దర్శన&ం మీరు చూడనప్పుడూ ఏలియా వచ్చవెళ్ళినాడు. మొదటినుండి దేవుడు తన ప్రవక్తల ద్వారా మాట్లాడుతున్నాడు. దేవుడు తన వాక్యవధువును, వాక్యముతో ఆత్మతో పునరుద్ధరించాడు. యేసుక్రీస్తు, బాప్తీస్మము ఇచ్చే యోహానును ఏలియా అని తెలియజేసినారు. (మలాకి 3:1; మత్తయి 17:1-13ః అపో.కార్యములు 3:1)

మలాకి 4:5-6 వచనాలలో విలియం బ్రెన్‌హాం 1909-1965 వరకు,

ఈయొక్క ప్రవక్త మరుగుచేయబడిన దేవునివాక్యాన్ని తనవధువుకు బయలు పరచారు. ప్రవక్తలు యోబేలు, మలాకీ, మత్తయి మరియు ప్రకటన గ్రంథంపై అనేకవిషయాలను ప్రవక్త విలియం బ్రెన్‌హాం గారు వివరించారు (ప్రకటన 8:1).

ఏడు సంఘ కాలముల యొక్క వివరణను, సంఘ చరిత్రను మనం గుర్తుల ద్వారా తెలుసుకోవచ్చు. యేసుక్రీస్తు మాత్రమే ఏడుముద్రలను విప్పుటకు, చదువుటకు అర్హత కలిగి ఉన్నారు. కాని యేసుక్రీస్తు తాను మరణించి, తిరిగిలేచి, తనయొక్క వధువుకు కూడా తన శరీరంలో భాగస్వామి కల్పించారు. ప్రకటన 4 మరియు 5 అధ్యాయములో ఏడు సంఘకాలములు ముగించబడినాయి.

భూమి పునాది వేయబడకమునుపు, దేవుడు చేసిన, దాచిన విషయాలను, ఈయొక్క అంత్యకాలంలో బయలుపరచినాడు. అది ఏడవదూత ద్వారా (ప్రకటన 1:1–3; 3:14; 10:7). ఎందుకనగా దేవుని వాక్యం ముద్రించబడినది, కాని ఇప్పుడు విప్పబడి, అభిషేకించబడినవి, తనయొక్క వధువు గురించి (1కొరింథి 13:10). “పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణముకానిది నిరర్థకమగును”.

మీరు దేవుని యొక్క వాక్యము గ్రహించారని నమ్ముతున్నాను. అది శరీర సంబంధమైనది కాదు, అది దేవుని కుమారుని యొక్క బయలుపాటు. ఏడవదూత స్వరం (జకర్య 14:4). “ఆ దినమున యెరుషలేము ఎదుట తూర్పు తట్టుననున్న ఓలీవ కొండ మీద ఆయన పాదములుంచగా ఓలీవకొండ తూర్పు తట్టునకును పడమటి తట్టునకును నడిమికి పడిపోయి సగము కొండ ఉత్తరపుతట్టునకు సగము కొండ దక్షిణపుతట్టుకును జరుగను గనుక విశాలమైన లోయ యొకటి యేర్పడును”.

ముగ్గురు అనగా త్రిత్త్వము కాదు కాని ఒకే దేవుడు, మూడు విభాగాలుగా పనిచేసాడు. అన్యవధువు దగ్గరికి వాక్యవధువుగా వచ్చాడు. క్రీస్తు తన యొక్క మధ్యవర్తిత్వాన్ని అన్యవధువుకు బయలుపరచాడు. దేవుని కుమారునిగా, మనుష్య కుమారునిగా, తనయొక్క చివరికాల వధువును విమోచించనీకి వచ్చాడు. దేవుని కుమారునిగా సంఘకాలము యొక్క ప్రజల గురించి వచ్చారు. వధువు ఎత్తబడిన



తర్వాత వెయ్యేండ్ల పరిపాలనలో యేసుక్రీస్తులవారు దావీదు కుమారునిగా పరిపాలిస్తారు.

యోహాను 5:26–28 “తండ్రి యేలాగు తనంతట తానే జీవము గలవాడై యున్నాడో అలాగే కుమారుడును తనంతట తానే జీవము గలవాడై యుండుటకు కుమారునికి అధికారము అనుగ్రహించెను. మరియు ఆయన మనుష్యకుమారుడు గనుక తీర్పుతీర్చుటకు (తండ్రి) అధికారము అనుగ్రహించెను. దీనికి ఆశ్చర్యపడకుడి; ఒక కాలము వచ్చుచున్నది, ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని, మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు”. ప్రభువు రెండు రకాల పునరుత్థానం గురించి మాట్లాడుతున్నారు. యేసు ఒక పునరుత్థానంగా ఉన్నాడు. మధ్యవర్తిగా, యాజకునిగా ఉన్నాడు. మరణాన్ని జయించిన రాజుగా, మరియు యూదా గోత్రపు సింహంగా ఉన్నాడు.

ఎక్కడ ఏడుముద్రలు విప్పబడ్డాయో, అక్కడ సినాయి పర్వతంపైన పది ఆజ్ఞలను అనుగ్రహించారు. ఆయన తీర్పుతీర్చేవానిగా ఉన్నాడు. (యోహాను 5:27; రోమా 4:15; రోమా 5:13; 1కొరింథి 13:10; ప్రకటన 14:5). దేవుడు వాక్యక్రమంలో తనయొక్క వధువును సిద్ధపరచుచున్నాడు. తర్వాత ఇశ్రాయేలీయులకు నేను నిన్నా, నేడు, నిరంతరము, ఏకరీతిగా ఉంటానని తెలియచేసుకుంటాడు.

గొప్ప వెలుగులో మేఘములపైన యేసుక్రీస్తు దగ్గరికి మనం వెళ్తాం. అప్పుడు అన్యులతో దేవుని కార్యం ముగించబడుతుంది (లూకా 17:22–24ః యెషయా 30:26; జెకర్య 10:1–7) దేవుడు వెలుగై ఉన్నాడు. యేసు వెలుగుగా తూర్పు దిక్కున ఉదయించిన ఉదయ నక్షత్రముల వలె వస్తున్నాడు (మత్తయి 24:27).

మనుష్య కుమారుడు ప్రత్యక్షము కాబోయే దినములలో సొదొమ గొమొఱ్ఱాలో ఎలా ఉందో, ఇప్పుడు లోకం అలాగనే ఉంటుంది. అప్పుడు ఆయన వస్తాడు.

(లూకా 17:28-37) ఆయనను అబ్రాహాము యొక్క రాజ సంతానము పొందుకుంటుంది. వధువు లోకములోనుంచి ప్రత్యేకింపబడుచున్నది (ఆదికాండం 18; మలాకి 4:5-6).

ఆదికాండంలో దేవుడు శరీరంలో వచ్చి అబ్రాహామును దర్శించి, శారా యొక్క హృదయ రహస్యాలను బయలుపరచినాడు. ఆయన వాక్యంగా ఉన్నాడు. (యోహాను 1:1; హెబ్రీ 4:12) ఆయన మరియ శరీరంలో తనను తాను బయలు పరుచుకున్నాడు. ఆయన ఈయొక్క అంత్యదినములలో కూడా దేవుడు సహజ సిద్ధమైన కార్యాలను జరిగిస్తాడు. సొదొమ గొమొఱ్ఱాలో ఎలా జరిగిందో, ఈయొక్క అంత్యదినాలలో అదేవిధంగా జరుగుతుంది. అప్పుడు ఆయన తన వాక్య వధువైన మనకోసం వస్తారు.

దేవుడు తనయొక్క అన్యవధువుకు తన ప్రవక్త విలియం బ్రెన్హాం గారి ద్వారా బయలుపరుచుకున్నారు. పాపిని రక్షించినాడు.

యేసుక్రీస్తు, ఆయన నిన్నా, నేడు, నిరంతరం ఏకరీతిగా ఉన్నాడు. ఆదికాండంలో జరిగిన పాపం, సర్పసంతానం ద్వారా భూమి శపించబడింది. యేసుక్రీస్తు రక్తము, వాక్యము ద్వారా తన వధువుకు విమోచన కలిగింది. దేవుడు రహస్య మేఘములో టుక్సన్ ఆరిజోనాలో ఫిబ్రవరి 28, 1963లో, మేఘములో ప్రత్యక్షమైనారు. నూటయాభై ఫోటోలు సహజసిద్ధంగా తీయబడినాయి. ప్రపంచంలో అనేక పత్రికలతో పాటు లైఫ్ మ్యాగజీన్లో ప్రచురించబడినాయి.



(దానియేలు 7:9; మత్తయి 24:29-30;)
(అపొ.కా. 1:9-11; ప్రకటన 1:7)

దేవుడు ముందుగానే ప్రవక్త విలియం బ్రెన్హాం గారికి తెలియజేసినారు. శాస్త్రజ్ఞులు కూడా ఈ విషయం కనుగొనలేకపోయినారు. యేసు భూమి మీద చేసిన కార్యాలు, విలియం బ్రెన్హాం అనే శరీరంలో కూడా జరిగించినాడు.



దేవుడు తనకు తానుగా బ్రెన్హాం శరీరంలో ప్రత్యక్షపరచుకున్నారు. యేసు, తన తండ్రిని గురించి ప్రకటించారు, తన గురించి కాదు. ప్రవక్త విలియం బ్రెన్హాం గారు కూడా దేవుని వాక్యమును ప్రకటించారు; తన గురించి కాదు. (యోహాను 1:18). ప్రవక్త విలియం బ్రెన్హాం గారు మనుష్య కుమారునిగా బయలుపరుచుకున్నారు. తన వ్యక్తిగతం గురించి కాదు (హెబ్రీ 4:12).

మన స్వరము కన్నా మన క్రియలే ఎక్కువ కేకలు వేస్తాయి. సంఘ ప్రజలు చెప్పారు, మేము యేసుక్రీస్తు యొక్క రాకడను గురించి ఎదురు చూస్తున్నామని చెప్పుచున్నారు, కాని వారియొక్క క్రియలు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. (లూకా 17:30-37). ఇద్దరు రాకడను గురించి ఎదురుచూస్తారు, ఒకరు ఎత్తబడతారు, ఒకరు విడువబడతారు. సంఘము ఆయన స్వరము విని, కలిగి జీవిస్తుంది. మరియు ప్రకటిస్తుంది.

కేవలం ఆయన యొక్క స్వరం మాత్రమే. వధువు కలిగి ఉంటుంది. ఆయన సంఘం అనే శరీరంలో స్థానం ఉంటుంది. ఆయన వధువు విశ్వాసం ద్వారా ఎత్తబడుతుంది. యోబు 19:25 “అయితే నా విమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమిమీద నిలుచుననియు నేనెరుగుదును”. అలాగే తన వధువు కూడా ప్రత్యక్షతను పొందుకుంటుంది.

నోవహు, యోబు, అబ్రహాము ఆయన వధువు అందరును వాక్య గురుతునా మాత్రమే కలిగిఉంటారు. ఈరోజు సంఘశాఖల్లో ఉన్న వధువు, దేవునిచే బయటికి పిలువబడి వాక్యప్రత్యక్షతలో నడిపించబడుతుంది. మనము ఆయన వాక్యములోనికి వచ్చేముందు బబులోను యొక్క పాప స్వభావాన్ని వదిలిపెట్టాలి. (ఆమోసు 3:3). దేవుడు వేశ్యను వివాహము చేసుకోడు కాని, నిజమైన కన్యకను వివాహము చేసుకుంటారు. మనం అందరం పక్షిరాజుగా దేవుని వాక్యం చుట్టు చేరి, ఆయనను ఆరాధించాలి. పక్షిరాజులు కేవలం వాక్యప్రత్యక్షతలను కలిగి జీవించి ప్రకటిస్తాయి.

సహోదరీ సహోదరులారా, దయతో సత్యవాక్యమును గ్రహించి, నీవు అపోస్తుల కార్యములు 2:38లో బాప్తీస్మం పొంది పరిశుద్ధాత్మను పొందుకోవాలి. అపవాది, సంఘశాఖలలో వెలుగుదూత వేశం వేసుకొని సంఘశాఖల వారిని మోసపరుచుతుంది. దేవుని పరిశుద్ధాత్మతో నింపబడినప్పుడు, నీవు ఈ కాలానికి ఇవ్వబడిన వర్తమానం మాత్రమే గుర్తించి, కలిగి జీవిస్తావు.

దేవుడు తన వాక్యమునకు తానే అనువాధికుడు. దానిని ఎవరూ అనువాదించలేరు. దేవుడు మాట ఇచ్చి దానిని నెరవేర్చుతారు. మరియ గర్భం ధరిస్తుందని ముందే చెప్పాడు, అలాగే జరిగింది. వెలుగు కలుగమని చెప్పాడు, అలాగనే కలిగింది. మనం ఇప్పుడు లూథరన్ కాలములో కాదు, వెస్లీ కాలములో కాదు, వాక్యవధువు కాలంలో జీవిస్తున్నాము.

మనం అన్ని సంఘవాఖల సిద్ధాంతాలను మరియు ఆచారాలను వదిలి, పరిపూర్ణమైన నేటి సత్యవాక్యములోకి రావాలి. దేవుడు తన నిజమైన వధువుపైన తన ఆత్మను కుమ్మరిస్తున్నాడు. చాలామంది దానిని చూడరు. కారణం లవోదికయ సంఘకాలం దిగంబరిది, గుడ్డిది, దౌర్భాగ్యము మరియు దిక్కుమాలినది. దానిని ఎరుగదు.

భూమికి పునాది వేయబడక మునుపు, దేవుడు చెప్పాడు వెలుగుకలుగు గాక అని, అలాగే వెలుగు కలిగింది. లోకము నన్ను చూడదుకాని మీరు నన్ను చూస్తారు. నా తండ్రి నాకు అనుగ్రహించిన వారు నాయొక్క వస్తారు. ఆయన ఒక్కడే వివిధ కార్యముల ద్వారా పనిచేస్తున్నాడు.

మనుష్య కుమారుడు వాక్యమై ఉన్నాడు. ఏడవదూత వర్తమానం మనుష్య కుమారునిదై ఉన్నది. (ప్రకటన 10:1-7) ప్రకటన ఒకటో అధ్యాయంలో అది ముగించబడుతుంది. అప్పుడు దేవుడు ఏడు దీపస్తంభముల మధ్య నివసిస్తాడు. అది మనుష్యకుమారుడు తీర్పుతీర్చేవానిగా ఉన్నాడు. దేవుడు తన వధువులో ఉన్నాడు (1కొరింథి 6:2). తన వధువు లోకానికి తీర్పు తీర్చేదై యున్నది. తన



వధువు ఆయన వాక్య స్వరూపంలోనికి వస్తుంది. వధువు మరియు వరుడు ఏకమైన రోజు అది మహిమకరమై ఉన్నది.

యేసుక్రీస్తు మనుష్యకుమారునిగా, తన వధువుకు విమోచనగా వచ్చాడు. దేవుడు మధ్యవర్తిగా ఉన్నాడు. వధువు పరిపూర్ణ పునరుత్థానం కలిగి ఉంటుంది. యేసుక్రీస్తు, వేయ్యేండ్ల పరిపాలనలో దావీదు కుమారునిగా ఉంటాడు.

దేవుడు మిమ్మును దీవించును గాక. మీరు దేవుని వాక్యాన్ని శ్రమలలో కూడా చదవండి, వాక్యానుసారంగా జీవించండి. యేసులాగా, ఇప్పుడు మనం శ్రమలనే గడియలో జీవిస్తున్నాము. నీకు పరిపూర్ణ విశ్వాసం ఉంటే, యోబు లాగా నీ కుటుంబ సభ్యులు నీ స్నేహితులు నీకు వ్యతిరేకంగా ఉంటారు. శ్రమల తర్వాత దేవుని జీవకిరీటాన్ని మరియు ఆయన పునరుత్థానాన్ని పొందుకుంటాం.

సహనము కలిగి ఉండండి, ప్రార్థించండి, సత్యమును వినండి, చదవండి. అది మిమ్మును చీకటిలో నుంచి వెలుగులోనికి నడిపిస్తుంది. నీవు ఆయనతో ఉన్నట్లయితే అందరికి సత్యవాక్యాన్ని చెప్పగలుగుతావు. జీవము, నిరీక్షణ దేవుని నుండి వస్తాయి. అవి వాక్యముగా మనల్ని మార్చుతాయి...

★★★★★